కర్నూలు | నంద్యాల
వార్త
17 మార్చి 2026 మంగళవారం పేజీలు 4

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం.. మరువలేనిది



: జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,

**కర్నూలు హాస్పిటల్ మార్చి 16 ప్రభాతవార్త :**

మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అమరజీవి కీ.శే. శ్రీ పొట్టి శ్రీరాములు గారు 1952 అక్టోబర్ 19న మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి 58 రోజుల పాటు దీక్ష కొనసాగించారు. చివరకు 1952 డిసెంబర్ 15న ఆయన తన తుదిశ్వాస విడిచారు. ఆయన త్యాగం ఫలితంగా అనంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు దారితీసి, రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ ఏ. సిరి గారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ వై. నాగేశ్వర రావు యాదవ్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ విక్రం సింగ్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు శ్రీ కె.వి. సుబ్బా రెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ఎల్.వి. ప్రసాద్, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ రామాంజనేయులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సోమిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.

## కాంట్రాక్టరు వేదింపు భరించ లేక..
# సెక్యూరిటీ గార్డ్స్ ఆత్మహత్య యత్నం..!



**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూర్టి గాడ్సుగా పని చేస్తున్న ముగ్గురు వ్యక్తులు సెల్ఫ్ వీడియో తీసుకుని ఆత్మహత్య యత్నం చేసుకున్న సంఘటన కళ కళం రేపుతుంది.. వివరలోకి వెళ్లితే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరువైజర్లుగా 2014 నుండి ముగ్గురు వ్యక్తులు చెన్నయ్య, నాగన్న, ఆదిలు పని చేస్తున్నారు. అయితే వీరికి నెలకు 12099 మాత్రమే జీతం ఇస్తున్నారు. వీరు ఈగల్ సంస్థకు చెందిన వారి ఆదీనంలో పని చేస్తున్నారు. అయితే జీతాలు పెంచాలని గత కొద్దిరోజుల క్రితం దర్నా చేశారు చివరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్, నారాలోకేస్‌ను కూడా కలిసి వచ్చారు. దీనితో కాంట్రాక్టరు కక్ష గట్టి వీరిని సూపరువైజర్లస్థాయి నుండి గాడ్సుగా మార్చారని బాదితులు అంటున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సూపడెంట్‌కు, డిసికి కూడా తెలుపడము జరిగింది. కాని స్పందించలేదు చివరకు ఇతర జిల్లా అయిన తిరుపతికి బదలీ చేస్తున్నామని చెప్పారు. అయితే నిబందన ప్రకారము బదలీ చేయడానిక రూల్సు ఒప్పుకోవు దీనతో కాంట్రాక్టరు నిలదీయగా ససేమిరా అన్నారు. దీనితో తాము ముగ్గురు సెల్ఫీ వీడియో తీసుకుని ఫినాయిల్ తాగామని ఆసుపత్రిలో చికిత్స పొందుతు వాపోయారు ప్రస్తుతము ముగ్గరికి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి నిలకడగా ఉంది. అయితే కాంట్రాక్టరు మాత్రమే నూతనంగా వచ్చిన నిబందన ప్రకారము డిగ్రీ ఉంటేనే సూపరువైజర్లుగా ఉండాలని అందుకే వారికి డిగ్రీ లేదు కాబట్టే డిమోట్ చేవామంటున్నారు







# వైభవంగా ప్రారంభమైన.. ఉగాది మహోత్సవాలు..!

- భృంగివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు
- మహలక్ష్మి అలంకారంలో అమ్మవారు





**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి16, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహ పుణ్యక్షేత్రంలో ఐదురోజులపాటు జరిగే ఉగాది మహోత్సవాలు సోమవారంనాడు ఆగమశాస్త్రాను సారం శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు దంపతులు, స్థానాచార్యులు(ఆధ్యాపక)అర్చకస్వావ ులు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయ బద్ధంగా ఆలయ ప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశంతో ప్రారంబించబడ్డాయి. వేదపండింతులు వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు. అర్చకస్వాములు, వేదపండింతులు, స్థానాచార్యులు వారు లోక క్షేమాన్నికాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు. దినికే శివ సంకల్పం అనిపేరు. దేశం శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండింతులు సంకల్పపఠనం చేసారు. తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. ఈ ఉత్సవాలల్లో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవత లలో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించ బడుతాయని చెప్పబడుతోంది. అందుకే యాగ శాల ప్రవేశం తరువాత చండీశ్వరుని ప్రత్యేకంగా పూజాదికాలు జరిపించడం సంప్రదా యం. శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించిన తరువాత అదికారులు, అర్చకస్వాములు కంకణా లను ధరించారు. అదే విధంగా ఋత్విగ్వరణం, అఖండస్థాపన, రుద్రకలశస్థాపన, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అంకురార్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

**భృంగివాహనంపై దర్శనం ఇచ్చిన శ్రీస్వామిఅమ్మవార్లు:**

ఈ ఉత్సవాలలో బాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించ బడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను భృంగివాహనసేవపై వేంచేబు చేయించి విశేషంగా అలంకార మండపంలో పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ఆలయ మాడవీధుల్లో గ్రామొత్సవం నిర్వహిం చడం జరిగింది. భృంగివాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన పనులలో ఏకాగ్రత లబిస్తుందని, పాపాలను హరించబడుతాయని చెప్పబడుతోంది.

**మహలక్ష్మి అలంకారం:**

ఉత్సవాల్లో బాగంగా సోమవారంనాడు శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి మహలక్ష్మి అలం కారం గ్రామోత్సవం జరిగింది. చతు ర్భాజాలు గల ఈదేవిపై రెండు చేతులలో పద్మాలను, క్రింది చేతులలో కుడివైపున అభయ హస్తం, ఎడమ వైపు వరముద్రతో దర్శనం ఇచ్చారు. మహలక్ష్మి స్వరూపిన్ని దర్శించడం వలన శత్రుబాధలు నివారించబడి, సకల శుబాలు కలుగుతాయని చెప్పబడుతోంది. గ్రామోత్సవంలో శంఖం, ఢమురుకం, జే గంట, కొమ్ము వాయిధ్యాం, కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెట చిందు, కర్ణాటక జాంజ్, కర్ణాటక డోలు విన్యాసాలు, వీరగాసీ, జానపదడోలు, నంది కోలుసేవ, కంచుడోలు మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

# ఇరిగేషన్ భూమి ఆక్రమణ..!

- రెండు సర్వే నంబర్‌లు, సుమారు ఐదు ఎకరాలు కబ్జా
- పదేళ్లుగా సాగులో ఉన్న వైనం
- కళ్లు మూసుకున్న ఇరిగేషన్ అధికారులు
- అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న ప్రజలు
- ఇప్పటికైనా స్వాధీనం చేసుకుంటారా లేక వదిలేస్తారా



**మంత్రాలయం, మార్చి 16, ప్రభాతవార్త;**

మంత్రాలయం మండలంలో ప్రభుత్వ భూముల కబ్జా పరంపర కొనసాగుతోంది. మండలంలో ఇప్పటివరకు వంక పోరంబోకు భూములు, రస్తా పోరంబోకు భూములు, నది పోరంబోకు భూములు చివరికి పట్టా భూములను సైతం అక్రమార్కులు కబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు బలంగా వినిపించాయి. అయితే ఇక్కడ మాత్రం ఓ వ్యక్తి సుమారు ఐదు ఎకరాల ఇరిగేషన్ భూమిని ఆక్రమించి దర్జాగా పంటలు పండిస్తూ రూ.లక్షలు సంపాదించాడు. గత పదేళ్లుగా ఈ తంతు కొనసాగుతున్నా అడిగే నాథుడే కరువయ్యాడు. వివరాల మేరకు... మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామశివారులో గురు రాఘవేంద్ర ప్రాజెక్టు (జీఆర్‌పీ)లో భాగంగా రైతులకు సాగునీరు అందించేందుకు చెరువును నిర్మించారు. ఇందులో భూసేకరణలో భాగంగా రచ్చుమర్రి, సుంకేశ్వరి, డి.బెళగల్ గ్రామాల రైతుల భూములను తీసుకున్నారు. ఇందుకుగానూ ప్రభుత్వం రైతులకు పరిహారం అందించింది. అయితే రచ్చుమర్రి గ్రామం సర్వేనంబర్ 291/ఏ2బీ ఎల్‌పీఎం నంబర్ 2917, విస్తీర్ణం 2.081 ఎకరాలు, అలాగే సర్వేనంబర్ 291/బీ1బీ, ఎల్‌పీఎం నంబర్ 1910, విస్తీర్ణం 1.811 ఎకరాలు మొత్తం సుమారు ఐదు ఎకరాలు ఆక్రమణకు గురయ్యింది. గ్రామానికి చెందిన కురువ ఈరన్న అనే వ్యక్తి ఈ సాగునీటి భూమిని ఆక్రమించినట్లు మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి ధ్రువీకరించారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ భూమి కబ్జాకు గురైనట్లు గ్రామ ప్రజలు, రైతులు చర్చించుకుంటున్నారు. ఈ వ్యక్తి ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా అక్రమంగా పైపులైన్ వేసి తన సొంత భూములకు చెరువులోని సాగునీటిని పారిస్తున్నాడు. ఈ విషయంపై అదే గ్రామానికి చెందిన బోయ రామయ్య అనే వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న మంత్రాలయం తహసీల్దార్ ఆర్ఐ జనార్ధన్‌రావుతో విచారణ చేయించారు. ఈ నివేదికలో ఈ భూమి ఆక్రమణకు గురైనట్లు తేల్చారు. తదుపరి చర్యల నిమిత్తం ఆదోని సబ్‌కలెక్టర్, జీఆర్‌పీ ఏఈకు నివేదిక అందించారు. అధికారులు ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుంటారా లేక వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే.



# పంచ సూత్రాలు గురించి ప్రతి రైతు తెలుసుకోవాలి ఎమ్మెల్యే కోట్ల

**డోన్ మార్చి 16 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపట్టి నటువంటి అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ రాయితీపై విత్తన సరఫరా ఎరువులు పురుగు మందులు గూర్చి రైతులకు తెలుసుకోవాలని తెలుసుకోవాలని సోమవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో డోన్ మండలంలోని రేకులకుంట ,యు కొత్తపల్లి గ్రామంలో పర్యటించి రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వము నుండి వ్యవసాయ శాఖ ద్వారా రైతులు పొందుతున్నటువంటి అమలవుతున్నటువంటి పథకములు ముఖ్యంగా పంచ సూత్రముల గురించి మరియు అన్నదాత సుఖీభవ ,పిఎం కిసాన్, రాయితీపై విత్తన సరఫరా, ఎరువులు, పురుగుమందులు గూర్చి రైతు లను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వ్యవసాయ ఉపసంచాలకులు డోన్ ఎం. సునీత గారు, డోన్ మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస రెడ్డి గారు, పసుపు సంవర్ధక శాఖ తిదీబీ నాగరాజు గారు, ఉద్యాన శాఖ అధికారి కళ్యాణి వివిధ శాఖల అధికారులు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేశారు.



# చట్టపరంగా.. న్యాయం

: పోలీస్ పీజీఆర్ఎస్ లో102 ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు, మార్చి 16, ప్రభాతవార్త :**

జిల్లాలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా పోలీసు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో ఎస్పీ ప్రజల వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 102 ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివ శంకర్, శ్రీనివాసనాయక్ పాల్గొన్నారు.

## విచ్చల విడిగా..
# మొబైల్.. పేకాట స్థావరాలు..!

: ఆదోని,ఆలూరు నియోజకవర్గాల్లో జోరుగా.. పేకాట

**ఆదోని,క్రైమ్, మార్చి 16 ప్రభాతవార్త :**

గత వైసిపి హయంలో ఆలూరు నియోజక వర్గంలో జరిగిన పేకాట రాష్ట్రాన్నే కుదుపు వేసిన విషయం విదితమే. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అసాంఘిక కార్యక్రమాలకు తావు ఇచ్చే ప్రసక్తే లేదని, కూటమి నాయకులైన సరే పార్టీకి చెడ్డ పేరు తెచ్చేవారని వదిలేప్రశక్తే లేదని సాక్షాత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ లు పెట్టి పోలీస్ యంత్రాంగానికి హుకుం జారీ చేశారు. దీంతో పోలీస్ యంత్రాంగం సైతం అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేసింది. పోలీస్ హెచ్చరికలతో పేకాటా స్థావరాలు ఎక్కడికెక్కడికి కనుమరు గయ్యాయి అనడంలో సందేహం లేదు. ఇదంతా బాగున్నప్పటికీ, వైసిపి అధికారంలో ఉన్నపుడు ఆకలిగొన్న పులులా కూటమి లోని ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీలకు అనుగుణంగా ఉండే ఓ వ్యక్తితో చేతులు కలిపి మొబైల్ పేకాట కు శ్రీకారం చుట్టారు. వీరు సాగిస్తున్న మొబైల్ పేకాట గత ఇరవై రోజుల నుండి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది అంటే దానికి ప్రధాన కారణం ఆదోని కి సమీపంలో ఉన్న ఓ పోలీసు అధికారితో లోపాయికారి ఒప్పందం జరిగిందని సమాచారం. ఒప్పందం మేరకు నాలుగు రోజులు మాత్రమే అనుమతి ఇవ్వగా, మిగతా మూడు రోజులు ఆదోని పరిసరాలలో యదేచ్ఛగా పేకాట నడుస్తున్నట్లు ,ఈ తరుణంలోనే నిన్నటి దినం కర్నూలు జిల్లా ఎస్పీ టీం ఆస్పరి మండలంలో సోదాలు చేబట్టి చిన్న హోతురు పొలిమేర పొలాలలో పేకాట రాయుళ్లు 18 మందిని అదుపులో తీసుకొని, రూ 5లక్షల 30 వేలు,8 బైకులు,17 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వాహకులు అర్ కె ఉరఫ్ రామకృష్ణ, విరుపాక్షి లను సైతం అదుపులో తీసుకున్నారు. పేకాట ఆదోని నియోజక వర్గంలో కొన్ని ప్రాంతాలైన పెద్ద తుంబలం, ఇస్వి పరిధిలో పెద్ద హరివానం, పట్టణ శివారు లో మొబైల్ పేకాట జరుగుతున్నట్లు ప్రజలు చర్చించు కుంటున్నారు. ఏది ఏమైనా పేకాట స్థావరా లను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ..

: విజయవాడలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహం ఆవిష్కరణ..

**కర్నూలు హాస్పటల్ మార్చి 16 ప్రభాతవార్త :**



అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎప్పటికీ మరువలేనిదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం అమరావతిలోని శాఖమూరు పార్కులో పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. అమరావతిలో తొలి భారీ శిల్పంగా పొట్టి శ్రీరాములు విగ్రహం నిలుస్తుంది. శాఖమూరు పార్కులోని 6.80 ఎకరాల్లో అమరజీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 6 నెలల రికార్డు కాలంలోనే ప్రాజెక్ట్ మొదటి దశ పనులను ట్రస్ట్ పూర్తి చేసింది. ఈ భారీ విగ్రహానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రెండో దశలో మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, సవిత సహా పలువురు ప్రజా ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. అమరజీవి భారీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తమ టీజీవీ గ్రూప్ తరుపున ఎన్నో విరాళాలు ఇచ్చామని అన్నారు. అయితే పొట్టి శ్రీరాములు విగ్రహం నిర్మాణం కోసం రూ.1 కోటి విరాళం ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే తెలుగు ప్రజల కోసం అప్పుడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైందన్నారు. ఎంతో మంది గొప్ప వ్యక్తులు రాష్ట్రం, దేశం కోసం పోరాటం చేశారని, వారందరినీ స్మరించుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వమని ఆయన అన్నారు.

# పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి



**డోన్ మార్చి 16 ప్రభాతవార్త :**

దివంగత నేత పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణంలోని నంద్యాల గేటు పక్కల ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన త్యాగం వల్లే మనకు రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు అన్నం ఆహారం లేకుండా దాదాపు 58 రోజులు పాటు నిరాహార దీక్ష చేపట్టి నిద్రాహారాలు మాని రాష్ట్రం కోసం త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు అదేవిధంగా ఆయన అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరి కిషన్ గుండాల జమ్మి జయరాముడు అలేబాదు పరమేష్ భూమా నాగన్న అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం

**కర్నూలు అర్బన్ మార్చి 16 ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలో పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి ఆధ్వర్యంలో "శ్రీకృష్ణ కాలచక్రం" శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 89వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవము చివరి రోజు జరుగుతున్న హోమం కార్యక్రమంలో వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



# మెగా ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్తా

– మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



**పాములపాడు, మార్చి 16, ప్రభాతవార్త:** మండలంలోని భానకచర్ల గ్రామంలో సర్పంచ్ ఆవుల జయసుధ, పారిశ్రామికవేత్త ఆవుల వెంకట నారాయణరెడ్డి ఇంటి అవరణలో కోరమాండల్ మరియు ఆవులు పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరయి సర్పంచ్ జయసుధతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరమాండల్ వారు, నారాయణరెడ్డి సహకారంతో భానకచర్ల గ్రామంలో ప్రజలకు మల్టీమెడికల్ ఉచిత క్యాంపు నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. పార్టీలకతీతంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం ప్రజలకు సేవ చేసుకోవడమే అన్నారు. కోరమాండల్ కంపెనీ వారు ఇలాంటి క్యాంపు నందికొట్కూరులో మా నియోజకవర్గ ప్రజలకు నిర్వహించాలని కోరారు. ప్రజలు ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ ఆవుల జయసుధ మాట్లాడుతూ భానకచర్ల గ్రామ ప్రజలకు మొదటి నుండి తమశక్తి కొలది వివిధ రూపాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ అయినప్పటికి కానప్పటికి రాజకీయాలకు సంబంధం లేకుండా గ్రామప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. వెంకటనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య బిజి షెడ్యూల్ ఉన్నప్పటికి మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవానికి రావడం పట్ల ప్రజల పట్ల ఆయనకున్న సేవాభావాన్ని వ్యక్తం అవుతుందన్నారు. ఆయన ఈకార్య క్రమంలో పాల్గొనడం కృతజ్ఞతలు తెలిపారు. కోరమాండల్ వైస్ ప్రసిడెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కోరమాండల్ నుండి ప్రజలకు వివిధ రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు ప్రజలకు పర్టిలైజర్ ఎరువులను, దేశంలో రైతులకు 60 శాతం కోరమాండల్ ఎరువులు రైతులు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెడికల్ సేవలను కంపెనీ ద్వారా వివిధ రూపాల్లో ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, కొత్తపల్లి మండల కన్వీనర్ లింగస్వామిగౌడ్, నాయకులు వెంకటేశ్వర్‌రావు, నారపురెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటి చైర్మన్‌లు లక్ష్మీకాంతరెడ్డి, గోవిందు, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శివశంకర్ స్వామి, బాలమల్లేశ్వర్‌రెడ్డి, ఆంజి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఆత్మకూరు పురపాలక సంఘం పాలకవర్గం..!

: ఐదు సంవత్సరాల పాలనలో ఎక్కడి గొంగళి అక్కడే




**ఆత్మకూరు, మార్చి 16, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల్ని పరిష్కరించుకునేందుకు తమ నాయకుడిని ప్రజలు ఓటు రూపంలో ఎన్నుకోబడతారు ఆ నాయకుడు గెలుపొందిన తర్వాత ప్రజలకు కావలసిన అభివృద్ధి సంక్షేమం తోపాటు ప్రజా సమస్యలపై అలుపెరగని నాయకత్వం చేయాల్సి ఉంటుంది అయితే గడిచిన ఐదు సంవత్సరాల పాలనలో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో ప్రజ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే నెలకొందన్న చందంగా మారిందని చెప్పవచ్చు నేటితో పురపాలక సంఘం పాలకవర్గ కమిటీ సభ్యుల పదవి కాలం ముగిసిపోవడంతో ప్రజలు మేము ఎన్నుకున్న మా నాయకుడు మాకు ఏమీ చేయలేదని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో అన్ని పార్టీలకు అతీతంగా రాజకీయాలు కొనసాగిస్తూ ప్రజలకు కావలసిన సంక్షేమం అభివృద్ధి తోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే ఆత్మకూరు పురపాలక సంఘంలో అభివృద్ధి పనులు ప్రజలకు చూపించింది గడిచిన ఐదు సంవత్సరాల వైసీపీ పరిపాలన పాలకవర్గంలో ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన కాలనీ అభివృద్ధిలో పాలకులు చిన్న చూపు చూడడం అక్కడ నివసించే ప్రజలకు మెరుగైన వసతులు లేకపోవడంతో ఆ కాలనీలో ప్రజలు ఐదు సంవత్సరాల పాలనలో మా ప్రజా ప్రతినిధి మాకు చేసింది ఏమీ లేదంటూ ఆగ్రహంతో ప్రజలు రగిలిపోతున్నారు 24 లు వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలను తూతూ మంత్రంగా అభివృద్ధి కొనసాగించినట్లు ప్రజలకు చూపించారే తప్ప పాలకవర్గంలో సరైన న్యాయం చేయలేకపోయారు పట్టణంలోని నాలుగవ వార్డు పరిధిలో ప్రజలు రద్దీగా తిరిగే రహదారిలో రోడ్డు శిధిల వ్యవస్థకు చేరుకున్న ఆ కాలనీకి చెందిన పాలకవర్గ కమిటీ సభ్యులు ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు విన్నపించిన పట్టించుకోని అధికారం అదే రోడ్డుపై డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరు రోడ్లపై ప్రవహించి ఇళ్ల మధ్యలో దుర్వాసన వెదజల్లుతుంది అని చెప్పిన పాలకవర్గం మాట వినలేక పోయారు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి వార్డులో ఏదో ఒక బలమైన సమస్య నెలకొనే ఉంది పాలకవర్గ కమిటీ నేటితో ముగిసిపోవడంతో ప్రజా సమస్యలు అక్కడికక్కడే నిలిచిపోయాయి. మరో ఆరునెలల్లో కూటమి పాలకవర్గంలో పట్టణ అభివృద్ధి పై ఆశలు...!? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరో ఆరు నెలల్లో పురపాలక సంఘం ఎన్నికలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం కూటమి ప్రభుత్వంలో ఆత్మకూరు పురపాలక సంఘంలో కొత్త పలకవర్గం ఏర్పడితే ఆత్మకూరు పూలపాలక సంఘం ఊహించని అభివృద్ధి జరుగుతుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు..

# జలజీవన్‌మిషన్ పూర్తి చేసిన ఘనత కూటమిదే - ఎమ్మెల్యే బీవీ

– పిల్లిగుండ్ల,నెరడుప్పల గ్రామాలలో అన్నదాత సుఖీభవ ఇంటింట ప్రచారం



**గోనెగండ్ల, మార్చి 16, ప్రభాతవార్త :** జలజీవన్ మిషన్ పథకంను పూర్తి చేసి గ్రామాలలో ప్రతి ఇంటికి ఉచితంగా తాగునీటి కొళాయిని ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వందే నని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో సోమవారం రూ.62.90 లక్షలతో ఏర్పాటు చేసిన జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేసిన సందర్భంగా శిలాఫలకంను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. అలాగే తాగునీటి కొళాయిలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి పిల్లిగుండ్ల గ్రామంకు తాగునీటి సమస్య తీరిందని ప్రతి కొళాయిలకు నీరు వస్తుందని తెలిపారు.అనంతరం టీడీపీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.అందులో కార్యకర్తలకు దిశానిర్దేశాలు చేశారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రూ.6వేల అకౌంట్‌లో జమ అయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే గ్రామంలో సీసీ రోడ్డు,డ్రైనేజి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు.సాయంత్రం నెరుడుప్పల గ్రామంలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసేందుకు గాను రూ.44లక్షలతో చేపడుతున్న పనులకు భూమిపూజ నిర్వహించారు.నెరుడుప్పల గ్రామంలో కూడా ఇంటింట తిరిగి అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధి చిన కరపత్రాలను రైతులకు అందజేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమీ ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన గుర్తు చేశారు.మూడు రోజుల ముందు ప్రతి రైతుకు ఉగాది,రంజాన్ పండగ కళ వచ్చిందని ఆయన అన్నారు.గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో జలజీవన్‌మిషన్‌తో తాగునీటి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఎర్పడిన 20నెలల కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి.ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు.ఆర్‌డీఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరు అందిస్తుందని క్యాబినెట్‌లో సీఎం ఆర్‌డీఎస్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు.రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్,ఏఈ శ్రీనివాసరెడ్డి,ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ,ఏవో హేమలత,డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన.టీడీపీ నాయకుడు పిల్లిగుండ్ల నాగన్న,కృష్ణ,హెచ్ కైరవాడి సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యానాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు బేతాల బడేసా, నూరఅహ్మద్,గోనెగండ్ల పట్టణ అధ్యక్షుడు మహల్ రహంతుల్లా, మురళినాయుడు, కాంట్రాక్టర్ షేక్షావలి, రాంపురం రఫీక్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు విద్యార్థులు ఎంపిక

**గోనెగండ్ల, మార్చి 16, ప్రభాతవార్త :** ఎన్‌ఎంఎంఎస్ 2025–26(నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్) జరిగిన పరీక్షల్లో గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో చదువుతున్న మనోజ్, శాన్వి, సుమయ్యా, రుబీనా తబస్సుం, జాషువా, అరవిందు, అరుమంది విద్యార్థులు ప్రతిభను కనపరచి స్కాలర్ షిప్‌కు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ షహినా పర్విన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్ కోసం గత ఏడాది డిసెంబరులో పరీక్ష నిర్వహించారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.12000 వేలు ప్రకారం నాలుగేళ్లు అందజేస్తుందని పెర్కొన్నారు.ఈ స్కాలర్ షిప్ ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు నెలకు రూ.1000 ప్రకారం ఏడాదికి రూ.12000 స్కాలర్ షిప్ వస్తుందని తెలిపారు.ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు.

# 10వ తరగతి పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు

**పగిడ్యాల, మార్చి 16, ప్రభాతవార్త :** 2025–26 విద్యాసంవత్సరానికి నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థుల సౌకర్యార్థం పగిడ్యాల మండలంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా కేంద్రంలో ఒక్కవిద్యార్థిమాత్రమే పరీక్షలకు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిల్వరాచల్, డిపార్టుమెంటు అధికారి షంషీర్‌ఖాన్ తెలిపారు. లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పరీక్షా కేంద్రంలో ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారనీ, చీఫ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, డిపార్టుమెంటు అధికారి అరుణకుమారి తెలిపారు. పగిడ్యాల పరీక్షా కేంద్రంలో అందరు విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెం డెంటు శ్రీరామచంద్రమూర్తి, డిపార్టుమెంటు అధికారి ఎల్లనాయుడు తెలిపారు. పరీక్షాకేంద్రాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ సంద్యామల ఎంఈఓ ఎం.వి.రమణారెడ్డి, ఆయనతోపటు డిప్యూటీ తహశీల్దార్ తనిఖీ చేశారనీ చీఫ్ సూపరింటెండెంటు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. అదేవిధంగా మండల విద్యాశాఖాధికారి, అబ్జర్వర్ పి.సుభాన్ పరిశీలించారనీ, నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం పరీక్షా కేంద్రం పర్యవేక్షించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ అనిల్‌కుమార్ ప్రథమ చికిత్సకేంద్రాన్ని పరిశీలించారు. 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖాధికారి, అబ్జర్వర్ పి.సుభాన్ తెలిపారు.

# కన్నడిగులకు అనప్రసాద వితరణ

**మహానంది, మార్చి 16, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినం సందర్భంగా మహానంది క్షేత్రానికి వచ్చేపోయే కన్నడ భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని సోమవారం నుండి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఇసుకపల్లె మహేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు తెలిపారు. శుక్రవారం వరకు రోజుకు వెయ్యిమంది భక్తులకు అన్నవితరణ కార్యక్రమాన్ని ఎంసీ ఫారం గ్రామ సమీపంలోని మారెమ్మ గుడి వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, హరిబాబు, జగదీష్ నాయక్ వెంకటరమణ, చంద్రకాంత్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంసీ కాల్వలకు మెట్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలి

**పాములపాడు, మార్చి 16, ప్రభాతవార్త:** పాములపాడు సమీపంలోని ఎస్ఆర్ఎంసీ కాల్వపై చలిమిల్ల బ్రిడ్జి వద్ద ఎస్ఆర్ఎంసీ కాల్వకు మెట్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలని పాములపాడు గ్రామస్థులు టి నాగరాజు, కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, సత్యమయ్య, ఇరిగేషన్ డీఈకి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎస్ఆర్ఎంసీ కాల్వ లైనింగ్ పనులు, సైడ్‌వాల్ పనులు జరుగుతున్న సందర్భంలో కాల్వకు మెట్లు, ర్యాంపు నిర్మించినట్లయితే పశువులకు, రైతులకు అవసరాల నిమిత్తం సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.

# వరిగడ్డి దగ్ధం

**మహానంది, మార్చి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాజులపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు వరిగడ్డి కాలి బూడిదయ్యింది. ఆదివారం గ్రామానికి చెందిన రైతు భాస్కర్ నిల్వ ఉంచుకున్న మూడువందల గడ్డి కట్టలకు నిప్పంటుకుంది. స్థానికులు గమనించి మంటలను అర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. అగ్నిమాపశాఖ ప్రమాదస్థలాన్ని చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. రైతుకు దాదాపు రూ.70 వేలు నష్టం జరిగినట్లు వాపోయారు.

# బండ్ల ట్రాక్టర్ మీద నుండి పడి వ్యక్తి మృతి



**ఆస్పరి,మార్చి 16,ప్రభాతవార్త:** మండల పరిదిలోని బినిగేరి గ్రామ సమీపంలో బండల్ ట్రాక్టర్ మీద నుండి పడి బత్తుల మహేష్‌బాబు(24) అనే వ్యక్తి మృతి చెందినట్లు సి.ఐ.గంగాధర్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన మహేష్‌బాబు నాప బండలు ట్రాక్టర్ లోడ్ చేసుకొని ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామానికి వుళ్తుండగా మార్గమధ్యలోనే ఆస్పరి మండలం బినిగేరి గ్రామ సమీపంలో ట్రాక్టర్‌పై నుంచి పడి మృతి చెందినట్లు సి.ఐ.తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని భందులవులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# మోటారుబైకు కారుఢీ వ్యక్తికి గాయాలు

**క్రిష్ణగిరి, మార్చి 16, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చుంచు ఎర్రగుడి కంభాలపాడు గ్రామాల మధ్యన మోటారుబైకుపై వెళుచున్న వెల్దుర్తి మండలం గోవర్దనగిరి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కేశవులు మోటారుబైకుపై చుంచు ఎర్రగుడి నుండి కంభాలపాడుకు వస్తుండగా మార్గమధ్యలో కారు ఢీకొన్నది ప్రమాదంలో ఆయనకు గాయాలు అయినాయి.ఆయనను చికిత్స నిమిత్తం వెల్దుర్తి ఆసుపత్రికి తరలించారు.

# శాంతిరాం హాస్పటల్ లో అరుదైన గుండె ఆపరేషన్ల విజయం



**నంద్యాల హాస్పటల్,మార్చి 16,ప్రభాతవార్త:** నంద్యాల లోని శాంతిరాం సూపర్ స్పెషాలిటి హాస్పటల్ కార్డియాలజీ విభాగం వైద్య రంగంలో అరుదైన ఘనతలను సొంతం చేసుకుంటోంది. గుండె రక్తనాళాల్లో తీవ్రమైన కాల్షియం అడ్డంకులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నలుగురు వృద్ధులకు అత్యంత క్లిష్టమైన రోటా ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి వైద్యులు కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఇటీవలే నంద్యాలకు చెందిన ఎస్.రంగలక్ష్మమ్మ (83)మరియు దువ్వూరు మండలం ఇడమడక గ్రామానికి చెందిన ఎం.సావిత్రమ్మ(70), గుండె సమస్యలతో శాంతిరాం ఆస్పత్రిలో చేరారు. వీరి రక్తనాళాల్లో కాల్షియం రాయిలా పేరుకుపోవడంతో సాధారణ స్టెంటింగ్ చేయడం సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో కార్డియాలజిస్టులు డా.టి.ని5షితారెడ్డి, డా.ఈ. నిఖిల్ ప్రవీణ్ ఆధ్వర్యంలోని వైద్య బృందం వీరికి అత్యంత నైపుణ్యంతో రోటా చికిత్స నిర్వహించి ప్రాణాపాయం నుంచి తప్పించారు. గతంలోను విజయవంతమైన చికిత్సలు కాగా ఇదే తరహాలో క్లిష్టమైన సమస్యతో బాధపడుతున్న నంద్యాల ప్రాంతానికి చెందిన పెద్ద లింగమయ్య మరియు బీకరబీ అనే రోగులకు కూడా గత జనవరి నెలలో వైద్యులు విజయవంతంగా రోటా ప్రొసీజర్లు నిర్వహించారు. వరుసగా ఇలాంటి సంక్లిష్టమైన కేసులు విజయం సాధించడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. **వైద్యుల వివరణ:** ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతు వృద్దాప్యంలో కాల్షియం వల్ల గట్టిపడిన రక్తనాళాలను క్లియర్ చేయడానికి రోటా టెక్నాలజీ ఎంతో కీలకం. సాధారణంగా ఇలాంటి చికిత్సల కోసం హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ శాంతిరాం హాస్పటల్‌లోని అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ వసతులతో తక్కువ ఖర్చుతో స్థానికంగానే ఈ క్లిష్టమైన చికిత్సలను అందిస్తున్నాం. ప్రస్తుతం రోగులందరూ కోలుకొని క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు. అత్యంత నైపుణ్యంతో చికిత్సలు అంధిస్తున్న వైద్య బృందాన్ని శాంతిరాం హాస్పటల్ యాజమాన్యాం మరియు రోగుల కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరువలేనివి



**ఆలూరు,మార్చి 16,ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరువలేనివని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డ్రగ్స్, పేకాట, ధౌర్జన్యాలు, కల్తీ లిక్కర్ విచ్చల విడిగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. ఏలూరు టిడిపి ఎంపి పుట్ట మహేష్ యాదవ్ డ్రగ్స్ తీసుకుంటు దొరికిన షోకాజ్ నోటీసు ఇస్తే ఎలా వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, ఎంపి పదవికి రాజీనామా చేయాలని, రాష్ట్రంలో లా అండ్ ఆడర్ అదుపు తప్పిందని, రాష్ట్రంలో ఆరాచక పాలన తప్ప సుపరి పాలన ఎక్కడలేదని, గ్రామాలలో విచ్చల విడిగా బెల్ట్ షాపులు ఉన్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఎమ్మెల్యే ఆరోపించారు. వైయస్సార్సీపి మండల కన్వీనర్ మల్లికార్జున, అరికెర వెంకటేశ్వర్, మాజీ ఎంపిటిసి భాస్కర్, యువనాయకులు రాజు. నాయకులుచ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం



**తుగ్గలి,మార్చి 16,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఇది నిజమైన రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. సోమవారం మండల కేంద్ర మైన తుగ్గలిలోని ఆయన స్వగృహంలో రైతన్న నీ కోసం కార్య క్రమ కరపత్రాన్ని ఏవో సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. రాంపల్లి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు కరపత్రాన్ని ఆవిష్కారించారు.నాగేంద్రం మాట్లాడుతు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిరైతుకు అందాలన్నదే ముఖ్యమంత్రిచంద్రబాబు ఆశయమన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీలు మరియు సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ రైతన్న నీ కోసం కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.రైతులు ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. విఏఏ సూర్యప్రకాశ్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నంపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు



**తుగ్గలి,మార్చి 16,ప్రభాతవార్త:** మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కారించుకొని ముస్లీం సోదరులకు వల్లపు గౌడ్స్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముస్లీంలు పెద్ద సంఖ్యలో ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థన అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు. వల్లపు గౌడ్స్ బ్రదర్స్ మాట్లాడుతు సమాజంలో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని, ఇటువంటి కార్యక్రమాలు మనుషుల మద్య భంధాలను మరింత పటిష్టం చేస్తాయని వారు పేర్కొన్నారు. గ్రామంలో హిందూ–ముస్లీంలు ఒకరి పండులను మరొకరు గౌరవించుకుంటూ కలిసి జరుపుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రాజేంద్రగౌడ్, జయచంద్రగౌడ్, భానుచంద్రగౌడ్, తిమ్మప్పగౌడ్, వెంకటపతి, మాభాషా, అసెని,ఉరుకుంద గౌడ్, రంగస్వామి,రామాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే రైతన్న మీకోసం



**కొత్తపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మరియు రైతులకు భరోసా కల్పించడానికి రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం అన్నారు. ఆమె సోమవారం మండల కేంద్రం కొత్తపల్లిలో రైతన్న మీకోసం వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. భాగంగా రైతుసేవా సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా రైతులకు అందిస్తున్న పథకాల గురించి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం గిట్టుబాటుగా మార్చడానికి నూతన సాంకేతికతల సేవలు వినియోగించుకోవాలన్నారు. నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసులు, రైతు సేవా సిబ్బంది జావిద్, రైతులు పాల్గొన్నారు.

# జగజ్యోతి బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ



**హొళగుంద, మార్చి16, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుంద లోని తేరుబజార్‌లో శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహ ప్రతి ష్టాపనకు సోమవారం వీరశైవ లింగాయత్ కులస్తులు భూమి పూజ చేపట్టారు. ఏప్రిల్ 20న బసవ జయంతిని పురస్కరించుకుని హొళగుంద గ్రామంలో శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ వీరశైవసంఘం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.గవి సిద్దప్ప,దొడ్డ బసప్ప,టీచర్ రాజా శ్రీకాంత్, వీరభద్రగౌడ,సిద్దేశ్,వీరేష్, తిప్పన్న,వీరభద్రస్వామి,వీరశైవలింగాయత్ కులస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత గాలికొదిలేసి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

– పీడీఎస్‌యు డీఎస్‌యు



**కర్నూలు విద్య, మార్చి 16, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్కూరుబంగ్లా నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో రాంచరణ్ అనే విద్యార్థి చదువు చున్నారు. ఆదివారం విద్యార్థుల మధ్య జరిగిన గొడవలో ప్రైవేట్ పార్టు వద్ద గాయం కావడంతో తన బీజాల్లో ఒకదాన్ని కోల్పోవడం జరిగింది. పాఠశాల యజమాన్యం నిర్లక్ష్యంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పీడీఎస్‌యు రాష్ట్రకార్యదర్శి రాజేష్, డిఎస్‌యు కన్వీనర్ శరత్ అన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌క వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల మధ్య గొడవలు జరుగుతున్నా అక్కడున్న యాజమాన్యం ప్రతిరూంకు వార్డెన్‌లను పెట్టకుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఫీజులు తీసుకొని విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నారు. విద్యార్థులకు రక్షణ కల్పించలేని నారాయణ విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని అలాగే గాయపడిన విద్యార్థికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో నాయకులు రాము, నాని, నాగేష్, వినయ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ కార్యాలయంలో 125వ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు..



**ఆత్మకూరు, మార్చి 16, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ మండల నాయకులు శివప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్. రవీంద్రబాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి పఠాన్ నాగూర్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, వెంకటాపురం మహానంది రాజేంద్ర రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్, వీఆర్ఎస్వి ప్రాజెక్ట్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కొప్పరపు రవిప్రసాద్, జనసేనా పార్టీ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ శ్రీరాములు, దినకర రావు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఉక్కు సాధన చేసిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ యువ నాయకులు నాగేశ్వరరావు నాయక్, అమ్మల్ల, మోమిన్ ఇబ్రహీం కలియుల్లా, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహణ



**కర్నూలు, హాస్పిటల్ మార్చి 16, ప్రభాతవార్త :** జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమశాఖ అధికారిని పి. విజయ గారి ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఎస్.ఎస్. ఉమెన్ హాస్టల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అవకాశాలు, వన్ స్టాప్ సెంటర్ సేవలు మరియు మహిళలకు అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. వన్ స్టాప్ సెంటర్ ఏఎస్‌ఐ జి. లలితమ్మ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ పథకాలు మరియు సహాయక సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రత, సంక్షేమం కోసం అందుబాటులో ఉన్న సేవలపై కూడా వివరించారు. కౌన్సిలర్ ఎం. సునీత, పారా మెడికల్ రేష్మా పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

: రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 16, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన కర్నూలు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వీ. జయనాగేశ్వర్ రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములుగారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, ఏఎంసీ చైర్మన్ మల్లయ్య , టీడీపీ కర్నూలు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కూటమి నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బుగ్గనపై టీడీపీ నాయకులు చేసిన వ్యాఖ్యాలు సత్యదూరం

– వైసీపీ నాయకులు



**బేతంచెర్ల, మార్చి 16, ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబుపై మాజీ మంత్రి బుగ్గన విమర్శలు చేశారని టీడీపీ నాయకులు చేసిన వ్యాఖ్యాలు సత్యదూరమని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ పుసులూరు మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రామచంద్రుడులు అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 9న సిఎం చంద్రబాబు నాయుడు వచ్చిన సభలో రైతు ఫిర్యాదుతో బుగ్గన పేరు వింటేనే సిఎం అత్యుత్సాహం చూపెట్టారని చేసిన విమర్శలపై టీడీపీ నాయకులు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యాలు సత్యదూరం అన్నారు. రాజేంద్రనాథ్‌రెడ్డి శేషారెడ్డి వారసులు కాదని అనడం సమంజసం కాదన్నారు. శేషారెడ్డికి జర్మన్ సంజీవరెడ్డి, అద్దాల సుబ్బారెడ్డి ఆ తరువాత తరాలు రావడం జరిగిందని ప్రస్తుతం రాజారెడ్డి ఉన్న గృహం సైతం శేషారెడ్డి వారసత్వం ద్వారా వచ్చిందేనని తెలుసుకోవాలన్నారు. అలాగే విషయపరిజ్ఞానం లేకుండా ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇక శేషారెడ్డి హైస్కూల్ విషయంలో ప్రభుత్వ పాలసీ మేరకు నాడు ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వాలకు భారంగా మారడంతో ప్రైవేట్‌గా నిర్వహించుకోవాలని చెప్పడంతో శేషారెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేయాలని అనుకోవడం జరిగిందన్నారు. అప్పటికే రాష్ట్ర ఆర్థికమంత్రిగా ఉన్న బుగ్గన పేద విద్యార్థుల చదువుల కోసం ఐదు విద్యాసంస్థలను మంజూరు చేయించడంతో వాటికనువైన భవనాలు లేకపోవడంతో ఒక్కపైసా అద్దె లేకుండా వాటిని నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. దీనిని పట్టుకొని కబ్జాచేశారు. ప్లాట్లు వేశారు అని పదే పదే చెప్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అలాగే రోడ్డు విషయంలో తమభూమి పోయిందని వాటికి సంబంధించిన డబ్బులు ఏవరి ఖాతాలో పడ్డాయో చెప్పాలని అంటున్న నాయకునికి వారి ప్రభుత్వం వచ్చి 20 నెలలు అయినా డబ్బులు ఎక్కడ ఉన్నాయో తెలియలేదా అన్నారు. ఇక కబ్జాల విషయానికి వస్తే ఊరికి అంతా తెలిసిన ఉప్పునీళ్ళ బావిని ఏవరు ఎప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నారో అందరికి తెలుసున్నారు. ఒకవేళ అదే మాజేజి నాయన వాళ్లు ఇచ్చిందే అంటే మరిదానం చేసింది మీరేలా తీసుకుంటారని ప్రశ్నించారు. బుగ్గన సొంత ట్రస్ట్ ద్వారా దోన్ గర్ల్స్ బ్లాక్, ప్యాపిలిలో వైద్యశాల కట్టించడం జరిగిందని ప్రభుత్వ భూముల్లో కట్టించారన్న మీరు మరి ఇనాళ్లు ఉన్న నాయకులు ఏవరైనా ప్రభుత్వ భూముల్లో కట్టించారా ఇప్పుడైనా కట్టిస్తారా అని వారన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామిలను నెరవేర్చేవిధంగా ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని ఇది ప్రతి ఒటరుకుంటుందని టీడీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రెండుసార్లు సర్పంచ్‌గా, ఒక దఫా ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ మరో దఫా ఆర్థికమంత్రిగా దిగ్విజయంగా పనిచేశారని ఆయన చంద్రబాబును విమర్శించడంలో తప్పేంటని ఆయనకు అన్ని అర్హతలున్నాయన్నారు. ఆయనపై ఆరోపణలు చేయడం బురదజల్లేందుకు ప్రయత్నించడం మీ పై మీరు బురదజల్లుకోవడమే అన్నారు. ఏవరేమిటో ఏవరు ఎక్కడి నుంచి ఎలా ఆస్తులు కూడబెట్టారో ఏవరిపేర్లమీద ఎన్ని డి పట్టాలున్నాయో త్వరలో చిట్టా బయటకు తీసి బహిర్గతం చేస్తామన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు మానుకొని విషయం తెలుసుకొని మాట్లాడేందుకు ప్రయత్నించాలని హితవు పలికారు. వారితో పాటు వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, వైసీపీ టౌన్ అధ్యక్షులు పిట్టల జాకీర్ ఉశేన్, ఎద్దులన్న తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు..

**: పదో తరగతి పరీక్షలకు ఉత్సాహంగా హాజరైన విద్యార్థులు.. : మాస్ కాపీంగ్‌కు పాల్పడితే బాధ్యులపై వేటు.. : పకడ్బందీగా పరీక్షల నిర్వహణ..**






**కోసిగి, మార్చి 16, ప్రభాతవార్త :** ఉరుకలు..పరుగుల మధ్య పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి.. పరీక్ష కేంద్రాలకు 30 నిమిషాలు ముందుగానే విద్యార్థులు చేరుకోవాలంటూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడంతో ఉరకలు, పరుగులతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు తరలివచ్చారు.. తొలిరోజు తెలుగు పరీక్ష పేపర్‌కు 98 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాధికారుల సమాచారం.. **కేంద్రాల వద్ద కోలాహలం:-** విద్యా సంవత్సరం అనంతరం పగడ్బందిగా కేవలం ఆరు పేపర్లతో జరుగుతున్న పదో తరగతి పరీక్షలు అట్టహాసంగా మొదలయ్యాయి.. దీంతో విద్యార్థులు కామన్‌గా పరీక్షలు రాస్తుండడంతో సోమవారం పెద్ద ఎత్తున కోలాహలం చోటుచేసుకుంది.. పరీక్షల్లో పాటించాల్సిన సూచనలు, ఎవరి సహాయం తీసుకోవాలనే అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సూచనలు చేసారు.. సాధారణ పరీక్షలు అనగానే విద్యార్థుల చేతుల్లో పెద్ద ఎత్తున పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఉండడం సహజం.. అయితే ఈ సారి ఏ కేంద్రం వద్ద విద్యార్థుల చేతుల్లో అటువంటి మెటీరియల్ కనిపించలేదు.. జిల్లాలోని కొన్ని సెంటర్లలో మాత్రం చిన్నచిన్న సమస్యలు వెలుగు చూసాయి.. ఈ సారి కూడా పదో తరగతిలో సరైన సిలబస్ పూర్తికాకవపోవడంతో పాటు చాలా జాప్యం వల్ల చదువు పట్ల విద్యార్థులు అనాసక్తి చూపించినట్లు తెలుస్తోంది.. ఈనేపథ్యంలో తరగతిగదుల్లోకి ఎలా వెళ్లాలో తెలియక, హాల్‌టికెట్‌లో ఉండే నెంబరును చూడడం కోసం కాస్తా ఇబ్బంది పడ్డారు.. ఏది ఏమైనప్పటికి మొదటి పరీక్షను సంపూర్తి చేసారు.. కోసిగిలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాలలో దాదాపు 1187 మంది విద్యార్థులుకు గాను 19 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పరీక్షల నిర్వహకులు తెలిపారు. నాలుగు కేంద్రాలలో ఏర్పాటు చేసినమౌలిక సదుపాయాలపై అధికారులు సంతృప్తిని వ్యక్తం చేసారు. పరీక్షల కేంద్రాల వద్ద ఎస్ఐ రమేష్‌రెడ్డి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడంతోపాటు ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు చోటు ఇవ్వలేదు.. **బస్సు రవాణా సౌకర్యం:-**పదో తరగతి పరీక్షలను రాసేందుకు వెళ్తున్న విద్యార్థులకు ప్రభుత్వం బస్సురవాణా సౌకర్యాన్ని కల్పించింది.. పరీక్ష కేంద్రాలకు వెళ్లే పదో తరగతి విద్యార్థులు బస్సులో హాల్ టిక్కెట్ చూపిస్తే వారికి పరీక్ష కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణించేందుకు రవాణా శాఖ సదుపాయం కల్పించింది.. **ఫ్లయింగ్ స్క్వాడ్ పరిశీలన:-**పదో తరగతి పరీక్షల మొదటి రోజు జరుగుతున్న తెలుగు పేపర్‌కు సంబందించి జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.. డిప్యూటీ తహశీల్దార్ మురళీ, డైట్ లెక్చరర్ పల్లం రాజు, ఎంఈవోలు బాలయ్య, శ్రీనివాసులుతో కలసి వారు ఈనాలుగు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.. సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి తన సిబ్బందితో పాటు సచివాలయ మహిళా పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేసారు..

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘననివాళి..



**ఆదోని క్రైమ్, మార్చి 16, ప్రభాతవార్త:** ఆదోనిలో అమరజీవి పొట్టి శ్రీ రాములు గారి విగ్రహానికి పులమాల వేసినా ఆదోని పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం పాలకమండలి సభ్యులు చిన్న రంగస్వామి మాట్లాడుతూ మహనీయుని త్యాగం ఈనాటికీ మనకు స్ఫూర్తి, మహాత్మ గాంధీజీ అడుగుజాడల్లో నడచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్న ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు చేశారు. ఆ అమరజీవిని స్మరించుకుంటూ ఘననివాళి అర్పిద్దాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సలహాదారుడు ఆరికేరి ముని స్వామి గారు, ప్రింటింగ్ ప్రెస్ శ్రీనివాసులు గారు, చిగిళి రవి మరియు తదితరులు.

## వడదెబ్బల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కర్నూలు హాస్పిటల్, మార్చి 16, ప్రభాతవార్త :** వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ (హీట్ వేవ్) బారిన పడే అవకాశం ఉందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఎల్. భాస్కర్ తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, భాలింతలు మరియు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ఓఆర్ఎస్ ( ఓ ఆర్ ఎస్) ప్యాకెట్లు సచివాలయాలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తలనొప్పి, తల తిరగడం, నీరసం, నాలుక ఎండిపోవడం, తీవ్రమైన జ్వరం, మత్తు నిద్ర, ఫిట్స్ లేదా అపస్మారక స్థితి వంటి లక్షణాలు వడదెబ్బకు సంకేతాలుగా భావించాలని తెలిపారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే బాధితులను చల్లటి ప్రదేశానికి తరలించి సమీప వైద్య కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో పలుచటి కాటన్ దుస్తులు ధరించడం, తలకు టోపీ లేదా రుమాలు కట్టుకోవడం, తరచూ మంచినీరు త్రాగడం, మజ్జిగ లేదా ఓ ఆర్ ఎస్ కలిపిన నీరు త్రాగడం మంచిదని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆరుబయట ఎక్కువ శారీరక శ్రమ చేయకూడదని సూచించారు. వడదెబ్బకు సంబంధించిన అనుమానాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో 9440898638 నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం ప్రత్యేక రాష్ట్రం సాధించి పెట్టింది



**కర్నూలు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. నాగశేషాచలా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించిపెట్టిందని, ఆయన త్యాగస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రేమడూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఎక్సైజ్ శాఖకు ఎంపిక కావడం, అలాగే కొంగణపాడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ గౌతమ్ డిప్యూటీ తహసీల్దారుగా ఎంపిక కావడంతో ఎంపీడీఓ జి.ఎన్.ఎస్. రెడ్డి ఇరువురిని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. నగేష్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి (జి ఎస్ డబ్ల్యూ ఎస్, వింగ్) ఎస్. జాకీర్ హుస్సేన్, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**కోడుమూరు,మార్చి 16, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ ప్రధాత త్యాగపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు సోమవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక ఆర్యవైశ్యుల సంఘం ప్రతినిధులు ప్రసంగించారు. ఆంధ్రరాష్ట్ర ఆవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను ఎన్నటికి మరువలేమన్నారు. ఆ త్యాగాలను నేడు కూటమి ప్రభుత్వం గుర్తించి అమరుడైన పొట్టి శ్రీరాముల 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు దోహదపడిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు స్థానిక ఆర్యవైశ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్యుల సంఘం ప్రతినిధులు బాలక్రిష్ణయ్య,పట్నం సుధాకర్,కలికె నాగరాజు, రఘురామయ్యశెట్టి, మయూరి రమేష్, నరసింహయ్య, ఎదిరే రమేష్, చిలుకూరి వెంకటేష్, నారాయణ, కొత్రికె ఉదయ్ కుమార్ శెట్టి పాల్గొన్నారు.

## తర్తూరులో ఈ నెల 22 న టెంకాయల వేలం పాట

**జూపాడుబంగ్లా, మార్చి 16 , ప్రభాతవార్త :** రాయసీమలోనే ప్రసిద్ది చెందిన శ్రీరంగనాథస్వామి తిరుణాల సందర్భంగా టెంకాయల విక్రయం కోసం ఈ నెల 22 వ తేదిన టెంకాయల వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మెన్ మండడి నారాయణ రెడ్డి సోమవారం విలేకర్లకు తెలిపారు. టెంకాయల వేలంతో పాటు, లడ్డూ, కొబ్బెర చిప్పల వేలం పాటలు కూడ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలం పాటల్లో పాల్గొనే వారు రూ.10వేలు ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. వేలం పాట దక్కించుకున్న వారు పాట పూరైన వెంటనే సగ భాగం సొమ్ము చెల్లించాలన్నారు. మిగిలిన సగ భాగం సొమ్ము ఈ నెల 31 వతేదిలోపు చెల్లించాలన్నారు. ఈ నెల 26 వతేది నుంచి ఏప్రిల్ 9వ తేది వరకు మాత్రమే టెంకాయలు , లడ్డూ ప్రసాదం అమ్ముకునే హక్కు పాటదారునికి వుంటుందన్నారు. కావున ఈ వేలం పాటలో అత్యదిక సంఖ్యలో పాల్గొనాలని చైర్మెన్ కోరారు.

## రావూస్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**ఎమ్మిగనూరు, మార్చి 16, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల జయంతినీ పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక సిబ్బంది కలసి ఖిఅమరజీవి చిత్రపటానికి ముందుగా పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించారని ఈ మహనీయుడు తెలుగు ప్రజల కోసం విడిగా ఆంధ్ర రాష్ట్ర సాధనకై 56 రోజుల పాటు నిరంతరాయంగా నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న ప్రాణత్యాగం చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగానికి కూడా వెనకాడని ధీరుడు అని వారి ఆశయ సాధనతో అడుగులు ముందుకు వేస్తామని తెలిపారు. అంతేగాక ఇటువంటి వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతున్న మా కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రోగ్రామ్ ఇంచార్జి విజయ్ కుమార్, సీనియర్ అధ్యాపకులు గోరంట్ల, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, కె.వీరేష్, పాలరాజ్, సంపత్, విజయ్ రాజు, ఎంబి.వీరేష్, సురేఖ, ధనుంజయ, గోవిందులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**రుద్రవరం, మార్చి 16, ప్రభాతవార్త:** పంచసూత్రాలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. సోమవారం ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలం తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో అధికారికంగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనా ్నరు. అలాగే ఈనెల 18 నుండి 23, 25 తేది వరకు మండలంలోని 14 రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం వారోత ్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు మండలంలోని ప్రతిగ్రామంలో ఉన్న ప్రతిరైతు కుటుంబాన్ని స్వయంగా వారి ఇంటివద్దకు వెళ్లి వ్యవసాయశాఖ రూపొందించిన పంచసూత్రాల గురించి వివరిస్తామన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయస్బిందికి రైతులందరు సహకరించాలని ఆమె కోరారు. ఈకార్యక్మమంలో విస్తరణాధికారులు, రాజు, ఫహిమా తబస్సుం, రైతుసేవా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వగరూరులో రైతన్నా మీకోసం..



**మంత్రాలయం, మార్చి 16, ప్రభాతవార్త;** మండలంలోని వగరూరు గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమం సోమవారం చేపట్టారు. మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రైతులకు సీఎం సందేశాన్ని వినిపించారు. కావునా రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఏఈఓ తిరుమల్‌రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, వీపీఏ శేఖర్, ఎల్‌డీసీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురంలో పోలేరమ్మ తిరునాల

**రుద్రవరం, మార్చి 16, ప్రభాతవార్త:** ఈనెల 19న మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో పోలేరమ్మ తిరునాల నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోలేరమ్మ తిరునాల సందర్భంగా వృషభరాజములకు బండలాగుడు పోటీలు అలాగే రాతిగుండు, ఇసక సంచి ఎత్తడం, ట్రాక్టర్ రివర్స్ పందెములు నిర్వహిస్తున్నామన్నారు. 20న చెక్కభజన, 21న కోలాటం, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బండలాగుడు పోటీల్లో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.40 వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేల చొప్పున బహుమతులు వృషభరాజముల యజమానులకు అందజేస్తామన్నారు. అలాగే 20న అరుపండ్లలోపు ఎద్దులకు బండలాగుడు పందెములు నిర్వహిస్తామనా ్నరు. ఈపోటీల్లో మొదటి బహుమతి రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.15 వేలు, ఐదవ బహుమతి రూ.10 చొప్పున వృషభరాజముల యజమానులకు అందజేయడం జరుగుతుందన్నారు. హాజరయ్యేవారికి భోజనవసతులు ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## అదుపుతప్పిన కారు నలుగురికి స్వల్పగాయాలు

**రుద్రవరం, మార్చి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముత్తలూరు గ్రామ మెట్ట సమీపంలో కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లడంతో నలుగురికి స్వల్పగాయాలు అయ్యాయి, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి అహోబిలం వైపు నుంచి ఆళ్లగడ్డకు వెళ్తున్న కారు ముత్తలూరు మెట్ట మలుపువద్ద అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిందన్నారు. ఈసంఘటనలో నలుగురికి స్వల్పగాయాలు అయినట్టు లెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న వారు తెలంగాణవారుగా పేర్కొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**- ఎన్ఎండి ఫయాజ్**



**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సంజీవనగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు లో జన్మించి స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని 1941-42 సంవత ్సరంలో జరిగినసత్యాగ్రహాలు మరియు క్విట్‌ఇండియా ముమ్మెంట్ ఉద్యమా ల్లో పాల్గొని పలుమార్లు జైలుశిక్ష అనుభవించారన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహానుభావుడన్నారు. ఆయన త్యాగఫలితానికి 1953 నవంబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరావతిలో 6 ఎకరాల విస్తీర్ణంలో 58అడుగుల పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటుచేసి వారిసేవలను స్మరించుకుంటున్నామని ఫిరోజ్ పేర్కొన్నారు. 12వ వార్డు కౌన్సిలర్ ఖండేశ్యాంసుదర్ లాల్, వైశ్య సంఘం అధ్యక్షులు బింగుమళ్ల శ్యాంసుందర గుప్తా, వైశ్య సంఘం నాయకులు సి హరి, సుధాకర్, వడ్డే జనార్ధన్ పాల్గొన్నారు.

## పంచసూత్రాలతో వ్యవసాయం లాభసాటి



**ఆళ్లగడ్డ, మార్చి 16, ప్రభాతవార్త:** పంచసూత్రాల పథకంతో వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు ప్రతిరైతు ఇంటికి వెళ్లి వ్యవసాయ అభివృద్ధి బాటలో పయనించే విధంగా మెలకువలు వివరించాలని మండల వ్యవసాయఅధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని బాచేపల్లె, కృష్ణాపురం తదితర గ్రామాల్లో రైతన్న మీకోసం వారోత ్సవాల్లో భాగంగా రైతుల కోసం రూపొందించిన పంచసూత్రాలను అధికారికంగా ప్రారంభించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ, ఫార్మర్ అఫ్, అలాగే ఏపీఎఫ్ఆర్ తప్పకుండా నమోదుచేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలోని ప్రతిరైతు కుటుంబాల ఇంటివద్దకే వెళ్లి వ్యవసాయ శాఖ రూపొందించిన పంచసూత్రాల గురించి వివరించడం జరుగుతుందన్నారు.టీడీపీ మండల కన్వీనర్ శీలంహరికుమార్,కృష్ణాపురం టీడీపీనాయకులు శివారెడ్డి, వ్యవసాయ,పశుసంవర్ధకశాఖ ఉద్యానవన సహాయకులసిబ్బంది, విఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం



**బనగానపల్లె, మార్చి 16, ప్రభాతవార్త :** నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని కైప గ్రామ ఊరు వెలుపల బిద్ది తిమ్మయ్య స్వామి సమీపంలో ప్లాట్లలో గుర్తుతెలియని మగశవం వయసు 30 నుండి 35 సంవత్సరాలలో ఉన్నది ఎవరికైనా ఆచూకీ తెలిసినవెంటనే నందివర్గం ఎస్సై భూపాలుడు బనగాన పల్లె రూరల్ సిఐ మంజునాథ్ రెడ్డిల నంబర్లకు 9121101098 9121101123 లకు తెలియజేయాలని తెలిపారు. గుర్తుతెలియని శవంను పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి,కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గం ఎస్ఐ తెలిపారు.

## అనాధ వృద్దురాల మృతి దేహానికి అంతక్రియలు



**ఎమ్మిగనూరు రూరల్, మార్చి 16, ప్రభాతవార్త :** అనాధ వృద్దురాలకు అంతక్రియలు నిర్వహించిన పూలె అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాము,కమలే గణేష్, భారతి, సింగెటి నరసన్న,యర్రన్న,కధరి కోట షాలేం, జై బీమ్ ఏమ్మార్పీస్ నాయకులు పాల్గొన్ని నీవాళ్లుర్పించారు. మంగళవారం మొన్న కాలువలో పడి మృతి చెందిన వృధారాలు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు ఘటన స్థలానికి చేరుకొని మృతి దేహని ప్రభుత్వ హాస్పిటల్ తరలింవి పోస్టుమార్టము చేసి మార్చురిలో ఉంచారు. వాళ్ళు వారు ఎవరు రాకపోవడంతో ఈ రోజు పూలె అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైట్ వాళ్ళుకు తెలపడముతో మానవత్వము చాటుకొని పూలె అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించారు.

## రైతులకు ప్రభుత్వ అన్ని విధాల అండగా ఉంది



**అవుకు, మార్చి 16, ప్రభాతవార్త:** రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉందని అవుకు మండల వ్యవసాయ అధికారి కలుమున్నీసా పేర్కొన్నారు. మండల పరిధిలోని శివవరం, చెన్నంపల్లి గ్రామాల్లో బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి తో కలిసి సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతును రాజు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు విధానాలతో కూడిన కార్యాచరణ అమలు చేసిందని తెలిపారు. అవుకు మండలం లో అన్నదాత సుఖీభవ పథకం కింద 8873 మంది రైతులకు రూ.3.55 కోట్లు , పీఎం కిసాన్ పథకం కింద 7713 మంది రైతులకు రూ. 1.54 కోట్లు నిధులు మంజూర అయ్యి రైతులకు ఖాతాలలో జమ అయ్యాయని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి వాటికి ప్రభుత్వం నుంచి వచ్చే మద్దతును రైతులకు తెలియజేశారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీపై బిందు సేద్యం, ఉద్యాన రైతులకు ఉజ్వల భవిత, ప్రకృతి వ్యవసాయం, పంటల సాగులో ఏఐ డిజిటల్ సేవలు సాటిలైట్ డిష్టెక్ సహాయం గురించి రైతులకు వివరించారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న ఆయా గ్రామాల్లోని రైతు సేవకేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఉంటారని తెలిపారు. గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, పశు వైద్య సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**హాలహర్వి, మార్చి 16, ప్రభాతవార్త;** పంటలు సరిగా పండలేదని మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటన హాలహర్వి మండలం జె.హొసల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... జె.హొసల్లి గ్రామంలో రామిరెడ్డి(35) అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా సాగుచేసిన పంటలు సరిగా పండలేదని మనస్థాపానికి గురై ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రామిరెడ్డి పురుగులమదు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, ఇది గమనించిన ఇరుగుపొరుగు వారు చూసి చికిత్స కోసం బళ్లారి ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక రామిరెడ్డి సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. మృతుడు రామిరెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

**- మండలంలో ప్రారంభమైన రైతన్న మీకోసం వారోత్సవాలు**



**గడివేముల, మార్చి 16, ప్రభాతవార్త;** రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏఓ జి.కె.పవన్‌కుమార్, గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డి.సత్యనారాయణరెడ్డి, పాణ్యం మార్కెట్‌యార్డు డైరెక్టర్ డి.వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం గడివేములలో రైతన్న మీకోసం వారోత్సవాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వ్యవసాయశాఖ, రెవెన్యూ, పశువర్ధశాఖ, ఇతర వ్యవసాయ అనుబంధ శాఖలు కలిసి ప్రతి గ్రామంలో పంచ సూత్రాలతో ఇంటింటా సర్వే నిర్వహించి రైతన్న మీకోసం వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో రైతుసేవా కేంద్రం సహాయకులు, పశువర్ధక శాఖ స్బిందీ, వీఆర్వో, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అభ్యుదయ రైతులతో మూడు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజూ 90 కుటుంబాలను సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో భాగంగా ఖరీఫ్ 2026 కార్యాచరణ ప్రణాళిక తయారీకి రైతుల సూచనలు, ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందన్నారు. బి.షణ్ముఖరెడ్డి, వీఆర్వో, నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు కామినహాల్ చెరువులో చేపల వేలం

**హాలహర్వి, మార్చి 16, ప్రభాతవార్త;** మండల పరిధిలోని కామినహాల్ గ్రామంలో చెరువులో చేపల పెంపకంపై చెరువు వేలం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరలక్ష్మీ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామినహాల్ చెరువులో చేపలు పెంపకం వేలంలో పాల్గొనే వారు ముందుగా పంచాయతీ అధికారుల అనుమతి పొందాలన్నారు. వేలంలో ఎలాంటి గొడవలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

## స్వర్గధామం స్వశాన వాటికను అందమైన బృందావనముగా తీర్చిదిద్దుతాము




**నంద్యాల, మార్చి 16,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల నవనిర్మాణ సమితి అద్వర్యంలో అభివృద్ధి చేసిన స్వర్గధామంఅందమైన బృందావనముగా తీర్చిదిద్దుతామని డాక్టరు మదుసూదనరావు అన్నారు. సోమవారము హిందూ స్వశాన వాటికల వెబ్ సైట్ ను మదుమణి సమావేశభవనములోనవనిర్మాణ సమితిఽ అద్యక్షులు డాక్టరు మదుసూదనరావు అద్యక్షతన నిర్వహించారు ఇందులో పాల్గొన్న ప్రము లాయరు తెలుగు దేశం పార్టి రాష్ట్ర కారన్యదర్శి వెదుర్ల రామచంద్రరావు డాక్టరు రామకీస్టారెడ్డి ఐయంఏ కేంద్ర కమిటి సభ్యులు ఐయంఏ మాజీ రాష్ట్ర అద్యక్షలు డాక్టరు రవికృష్ణ లు ప్రారంబించారు. ఈసందర్బమగూ మదుసూదనరావు మాట్లాడుతూ నంద్యాల అంజనేయ స్వామి దేవాలయం వెనుక ఉన్న స్వశాన వాటికపివి నగరు సమీపములో ఉన్న స్వశాన వాటికలను పరిశుబ్రమైన స్వశాన వాటికలు తీర్చిదిద్దడముతో పాటు అందమైన బృందావనముగా తయారు చేస్తామన్నారు.

## రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి

**దేవనకొండ, మార్చి 16, ప్రభాతవార్త;** రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు, దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప పేర్కొన్నారు. సోమవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ చివరి విడత నగదును జమ చేయడంపై రైతులకు వారు రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టి అవగాహన కల్పించారు. దేవనకొండలో ఇంటింటికి తిరుగుతూ రైతులకు నగదు జమ అయ్యిందా లేదానని అడిగి తెలుసుకుని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని, సమస్యలను టీడీపీ ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని చెప్పారు. ఏఓ ఉషారాణి, నాయకులు రామారావునాయుడు, ఆకుల వీరేష్, మాల బండ్లయ్య, కాకర్ల శాంతకుమార్, కొత్తపేట గోవింద్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, బుసల లక్ష్మన్న, రాముడు, ఏఈఓ మల్లికార్జున, వీఏఓ కళావతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో రాణించాలి

**- ఏఓ ఉషారాణి - దేవనకొండలో రైతన్న మీకోసం కార్యక్రమం**



**దేవనకొండ, మార్చి 16, ప్రభాతవార్త;** రైతులు వ్యవసాయంలో రాణించాలని ఏఓ ఉషారాణి పేర్కొన్నారు. మండల కేంద్రమైన దేవనకొండతో పాటు మండలంలోని గ్రామాల్లో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రైతులతో కలిసి సోమవారం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి తెలిపారు. నీటిభద్రతపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయంపై డిమాండ్ ఉన్న పంటలను పండించడం, అగ్రిటెక్, సాంకేతికత యాప్‌ను వినియోగించడం, మట్టి పరీక్ష, డ్రోన్‌లు, వ్యవసాయ యాంత్రీకరణ, పనిముట్లు, ఆహార ప్రాసెసింగ్ విలువ జోడింపు, కొత్త రకాలను ప్రోత్సహించడం ప్రకృతి వైపరీత్యాలు సహజ వ్యవసాయం, బిందుసేద్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం, పంటలకు గిట్టుబాటు ధర గురించి రైతులకు వివరించారు. ఏఈఓలు రంగన్న, మల్లికార్జున, వీఏఏలు కళావతి, హసీనా, మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లె రంగడు, సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్,మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప,టీడీపీ మండల కార్యదర్శి శాంతికుమార్, టీడీపీ నాయకులు రామారావునాయుడు, ఆకుల వీరేష్, బండ్లయ్య, రాముడు, లక్ష్మన్న, రైతులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం: రాఘవేంద్రరెడ్డి..



**అగసనూరు(కోసిగి), మార్చి 16, ప్రభాతవార్త :**రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరింత విస్తృతంగా పనిచేస్తోందని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి అనా ్నరు..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్నా..మీకోసం" కార్యక్రమంలో భాగంగా కోసిగి మండల పరిధిలోని అగసనూరు గ్రామంలో వ్యవసాయాధికారి వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు సంబందించిన పంట కాలువ ల్లో పూడికలు తీయకుండా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెంటనే కోట్లాది రూపాయిలు వెచ్చించి పూడికతీత పనులను పూర్తి చేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించినట్లు వివరించారు.. అక్కడే ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించారు.. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించాలని, ఈపంటల సాగుద్వారా పర్యావర ణాన్ని కాపాడుకోచ్చన్నారు.. రసాయనాలు లేని సహజ పంటలను వినియోగం చాలా అవసరమ న్నారు.. సహయ వ్యవసాయం ద్వారా పండించిన ప్రకృతి పంటలు ఆరోగ్యాన్ని, భూమి ఆరోగ్యాన్ని కూడా కాపాడుతాయన్నారు.రైతులు ప్రకృతి వ్యవసాయంవైపు మరింతగాముందుకు రావాలని, ప్రజలు కూడా సేంద్రియ ఉత్పత్తులను వినియోగించి రైతులకు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.. మంత్రాలయం నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజు, తహశీల్దార్ వేణుగోపాల్, ప్రకృతి వ్యవసాయ అధికారి ఆంజినేయులు, టీడీపి నాయకులు మండలఅధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, సీనియర్ నాయకులు ముత్తారెడ్డి,అర్లబండ సొసైటి అధ్యక్షులు నాడిగేని అయ్యన్న , ఎల్ఎల్‌సి ఏఈ రవి ప్రసాద్, మార్కెటింగ్ అధికారి మహేశ్వరి . జ్ఞానేష్ , విఆర్వో బసవ రాజు, ఎస్ఐ రమేష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Dhaincha, Sunhemp and Pillipesara Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 17.03.2026, 16.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 01.04.2026 till 14.00 hrs. and the date of opening technical bid is 01.04.2026 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2025-26/
Date: 16.03.2026

Regional Manager
National Seeds Corporation
Secunderabad

04 page 17_04 page 17.qxd 16-03-2026 PM 11:17 Page 1



## ఆ మూలమలుపులు తొలగించకపోవడంలో ఆంతర్యం ఏమిటి..?

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి16, ప్రభాతవార్త**



నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం, శ్రీశైలం మండలం, సుండిపెంట గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. గ్రామంలో రూ. 8కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ పనుల్లో నూతన విధ్యుత్ లైన్లు, డ్రైనేజి కాలువలు, రోడ్ల విస్తరణ తదితర పనులు కొనసాగుతున్నాయి. ఎనో ్న ఎండ్ల తరబడి గ్రామాబివృద్ధి మరుగున పడింది. గత పాలకులు అబివృద్ధిని అదమరిచారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాకా సుండిపెంట రూపురేఖ లను మార్చేందుకు కంకణం కట్టుకుంది. ఎంఎల్ఎ బుడ్డారాజశేఖర్‌రెడ్డి హయంలో అబివృద్ధి అంటే చూపించాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే కాలనీ అబివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా తన మన అనే భావం లేకుండా అబివృద్ధి పనులు కొనాసాగాలని స్థానిక నాయకులుకు సూచనలు చేసారు. ఎంఎల ్ఎ అలోచన విదానాన్ని కొందరు స్థానిక చోటామోటా నాయకులు చాల చులకనగా తీసుకుంటూ పనులు చెయించడం జరుగుతుందని కాలనీ ప్రజల నుండి విమర్శలు వెల్లవేత్తుతున్నాయి. బస్టాండు రోడ్డు విస్తరణ పనుల్లో ఎన్నో ఎండ్ల తరబడి ఉన్నా అయా జాతీయ నాయకుల విగ్రహాలను కూడా తొలగించి విస్తరణ పనులు చెయించడం జరుగుతుంది. బసా ్టండు నలువైపుల మూలలు కూడా తొలగించి పనులు చేయాల్సి ఉండగా కొందరు సా ్థనిక చోటామోటా నాయకులు మూలమలుపులు తొలగించ కుండానే కొన్ని దుఖాణాలకు వత్తాసు పలుకు తున్నట్లుగా పనులు చెయించడం విమర్శలు వేల్లువేత్తుతున్నాయి. అందరికి ఒకే న్యాయం ఉండాలి కధా...? మూలమలుపు తొలగింపులో పారదర్శకత లేకుండా చేయడం ఎంత వరకు సమంజసం అని సాటి వ్యాపారసు ్థలు చర్చించుకోవడం జరుగుతుంది. మా దుఖాణాల వరకు వస్తే ఎక్కువగా తొలగించిన వారు బస్టాండు మూలమలుపుల దుఖాణాల తొలగించకుండా వదిలివేసారంటే ఏమని అర్ధం చేసుకోవాలని విమర్శలు గుప్పిస్తున్నాయి. వ్యాపార దుఖాణాల తొలగింపులో అందరికి సమ న్యాయంగా ఉండేలా చేయాలని దుఖాణాదారులు ఏమ్మెల్యేను కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక కొందరు నాయకుల తీరుపై సమాచారం తెలుసుకోని బస్టాండు పనుల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అబివృద్ధి చేయాలని ఏమ్మెల్యేను కోరుతున్నారు.




## భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు.. పొట్టిశ్రీరాములు కృషి ప్రశంసనీయం

**–జిల్లా కలెక్టర్ రాజకుమారి**
**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధిః**

భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సంజీవనగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహాత్మ గాంధీ ఆలోచనలకు ప్రేరణగా పనిచేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా



సమాజంలో సమానత్వం నెలకొల్పాలనే సంకల్పంతో ఆయన జీవితాంతం కృషిచేశారన్నారు. ఆ త్యాగమూర్తిని స్మరించుకుంటూ అమరావతిలో ఆయన 58 రోజుల నిరాహారదీక్షకు ప్రతీకగా 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవిష్కరించడం జరిగిందన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా జిల్లా వ్యాప్తంగా పలు కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో డిఆర్వో రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్, నంద్యాల ఆర్డీవో విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో 1టౌన్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు..!



**ఆదోని క్రైమ్ మార్చి 16, ప్రభాతవార్త :** ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గార్డినియా విల్లా లో ప్లాటు యజమాని కురవ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో కానిస్టేబుల్ రామకృష్ణ కేసు నమోదు కావడంతో మరియు అతని వీడియో వైరల్ కావడంతో శాఖపరమైన చర్యలు తీసుకుంటూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సస్పెన్షన్ వేటు వేశా

## మార్కెట్ యార్డులో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**కర్నూలు అర్బన్ మార్చి 16 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పాలకవర్గం చైర్మన్ గోల్కొండ అజ్మత్ బి హమీద్ అధ్యక్షతన జయంతి వేడుక నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడడానికి ప్రాణం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు కు మరెవరు సాటిరారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో 85 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో కె. శేషగిరిశెట్టి డైరెక్టర్లు శ్రీమతి సువార్తమ్మ ఏసన్న , కళ్యాణి కళ్యాణి అనంతయ్య , చిన్నమ్మ, పవన్ కుమార్, జి. శ్రీధర్ , మాధవ స్వామి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్లు కేశవరెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

**: పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్‌రెడ్డి**



**ఎమ్మిగనూరు రూరల్ మార్చి 16 ప్రభాతవార్త :** అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని కే తిమ్మాపురం గ్రామములో మాజీ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు బి.జి. మాదన్న మనవడు అశోక్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు కుటుంబ కలహాలే కారణమని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎం ఎల్ ఏ బివి జయనాగేశ్వర రెడ్డి ఘటన స్థలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చేరుకొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మండల నాయకులు, కార్యకర్తలు పాలొగొన్నారు.

## మాస్ కాపీయింగ్‌కు అవకాశం కల్పించకండి

**: పరీక్ష కేంద్రాల్లో పరిశీలిస్తున్న సిఐ ఇంతియాజ్ భాష**



**డోన్ మార్చి 16 ప్రభాతవార్త :** పదో తరగతి పరీక్ష ప్రాంతాలలో సోమవారము అర్బన్ సీఐ ఇంతియాజ్ భాష పరీక్ష కేంద్రాల సెంటర్లలో పరిశీలించారు పరీక్ష కేంద్రాల దగ్గర ఉన్నటువంటి పోలీసులకు కొన్ని సూచనలు అందజేశారు పరీక్ష కేంద్రాల దగ్గర ఎవరైనా మాస్ కాపీయింగ్ పాల్పడానికి వచ్చిన వ్యక్తులపై ప్రత్యేక నిఘ ఉంచాలని పరీక్ష కేంద్రాలలో ఇతర వ్యక్తులను కేంద్రాల దగ్గరకు అనుమతించ కూడదని హెచ్చరించారు అలా అనుమతించినట్ల తెలిస్తే మాత్రం విధులను నిర్వహిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు .

## బొత్స సత్యనారాయణ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**వెల్దుర్తి, మార్చి 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను సోమవారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మర్యాదపరకంగా కలిశారు. ఆయన యోగక్షేమాలను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అడిగి తెలుసుకున్నారు. మీకు ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నామన్నారు.

## ఎమ్మిగనూరులో భారీగా పట్టుబడిన.. అక్రమ మద్యం..!

**: ఎక్సైజ్ శాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు**
**: మద్యం వ్యాపారి మాజీ సైనికుడు**
**: పూర్తి సమాచారం అందచేస్తామన్న డిపిఈఓ సుధీర్ బాబు**



**ఎమ్మిగనూరు క్రైం, మార్చి 16 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరులో అక్రమ మద్యం వ్యాపారం వెలుగులోకి వచ్చింది. ఎమ్మిగనూరు మండలం వెంకటాపురం కాలనీలో ఎక్సైజ్ శాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు డిపిఈఓ సుధీర్ బాబు సోమవారం నిర్వహించిన తనిఖీల్లో భారీగా మద్యం బాటిళ్ల పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా వెంకటాపురం కాలనీ నందు ఓ గుడిసెలో అక్రమంగా డిపిఈఓ సుధీర్ బాబు మాట్లాడుతూ భారీగా నిల్వ ఉంచిన మద్యం బాటిల్లు గుర్తించినట్లు తెలిపారు. రూ. 6 లక్షలు విలువ చేసే 56 బాక్స్ ల్లో అరుణాచల్ ప్రదేశ్ కి చెందిన మద్యం బాటిల్ గా గుర్తించారు. ఈ మద్యం వ్యాపారం మాజీ సైనికుడు ఆంజనేయులు చేస్తున్నట్టు విచారణలో తేలిందన్నారు. ఈ మద్యం బాటీల్లు సైనికుల కోసం కేటాయించిన ట్రంక్ పెట్టెలో రైలు మార్గం ద్వారా మద్యం తెచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్టు సమాచారం అందిన నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో వీటి ధర రూ. 1000 ఉంటే ఆ రాష్ట్రంలో రూ. 300 ధర ఉంటుందన్నారు. ఈ మద్యం వ్యాపారిపై ఇప్పటికే మూడు కేసులు ఉన్నట్లు గుర్తించారు. గత కొంతకాలం నుండి ఈ అక్రమ మద్యం వ్యాపారిపై నిఘా ఉంచి పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు. పూర్తి వివరాలు ఉదయం తెలియచేస్తామన్నారు. ప్రస్తుతానికి మద్యం బాటిళ్లను సీజ్ చేసిన అధికారులు, నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారు..? రవాణాలో వీరికి సహకరిస్తున్న వారెవరు..? అనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. మరి ఎమ్మిగనూరులో ఒక్క వ్యక్తి నుండి ఇంత పెద్ద మొత్తంలో అక్రమ స్వాధీనం చేసుకుంటే.. మరి రోజు నిర్వహించే బెల్టు షాపులు నుంచి ఏ స్థాయిలో అక్రమ మద్యం స్వాధీనం చేసుకోవాలి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంత పెద్ద మొత్తంలో అక్రమ వ్యాపారం జరుగుతుంటే స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు కళ్ల మూసుకున్నారా..? లేక మామూళ్ల తీసుకోని చూసి చూడనట్లు వదిలేశారా..? అనే అనుమానాలు వ్యక్తమోతున్నాయి. బెల్ట్‌షాపులపై కూడ దృష్టి సారిస్తే.. స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు బాగోతం బట్టబయలు అవుతుందని ప్రజలు కోరుతున్నారు.



## తర్తూరు జాతర విజయవంతం చేయండి - ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, మార్చి 16 ప్రభాతవార్త :** మార్చి 27 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న శ్రీరంగ నాథస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుని జాతరను విజయవంతం చేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధికారులను ఆదేశించారు. సోమవారం దేవాలయ ప్రాంగణంలో జాతరపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా దేవాదాయ శాఖ ఈఓ సాయికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులంతా సమన్వయంతో పని చేయలన్నారు. ట్రాఫిక్, పంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా వుండాలన్నారు. విద్యుత్ , తాగునీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకూడదన్నారు. పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయితీ సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా జాతర జరిగే తొమ్మిది రోజుల పాటు అవసరమైన ప్రదేశాల్లో ట్రాఫిక్‌ను మల్లించి, ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. జాతరలో వైద్య ఆరోగ్య శాఖ ఆతధ్వర్యంలో నిర్వహించే వైద్యశిభిరాలు నామమాత్రంగా కాకుండా నిత్యం భక్తులకు సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి సిఐ సుబ్రమణ్యం పర్యవేక్షణలో పోలీసులు తగిన ఏర్పాట్లు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, ఎంపిపి మిద్దె నీలమ్మ, డిడిఓ అన్వరాభేగమ్, ఎంపిడిఓ గోపిక ృష్ణ, సిఐ సుబ్రమణ్యం, ఆర్‌టిసి డిఎం మహ్మద్ రఫిక్, డిప్యూటీ తహాశీల్దార్ నాగన్న, విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాసులు, వ్యవసాయశాఖ ఎడి గిరీష్, పశు



సంవర్ధక శాఖ ఎడి రామాంజనేయ నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాసరెడ్డి, దేవస్థానం చైర్మెన్ మందడి నారాయణరెడ్డి, సొసైటీ చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, నియోజక వర్గ పరిశీలకులు దేవుళ్ల మురళి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మెన్ పరమేశ్వరరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మెహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్ ్జ గిరీశ్వరరెడ్డి, టిడిపి నాయకులు దొరబాబు రెడ్డి, ఈఓఆర్‌డి పద్మావతి, వైద్యాధికారి సర్పరాజ్ మహ్మద్, ఇంజనీర్లు బషీర్, నాగేంద్రబాబు, గ్రామ నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విచారణ చేపట్టి.. చట్టపరిదిలో న్యాయం చేస్తాం

**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖకు అందించిన పిర్యాదులను విచారణ జరిపి పిర్యాదుదారులకు చట్టం పరిదిలో న్యాయంచేస్తామని జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ చెప్పారు. సోమవారముస్థానిక బొమ్మల సత్రము వద్ద ఉన్న యస్‌పి బంగ్లాలో గ్రీవెన్సు కార్యక్రమము యస్‌పి నిర్వహించారు. ఇందులో 75 పిర్యాదు అందాయని యస్‌పి చెప్పారు. ఈసందర్బముగా యస్‌పి మాట్లాడుతూ చట్ట పరిదిలో చట్టపరంగా సమస్యలకు తోణమే పరిస్కారము చూపాలని నిర్ణీత గడువు లోపల పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగవ్యవహరించరాదని సంబందితఅదికారులకు అదేశాలుజారీ చేశారు. పిర్యాదులో బాగంగా.. నాకు సంబందించిన రెండు ఎకరాల పొలాన్ని దౌర్జన్యముగా అక్రమించి పొలం దగ్గరికి వస్తే చంపుతానిన మహాపతిరావు రమేష్, యశోద అనువారు బెదిరిపున్నారని నాకు న్యాయం చేయాలని పిర్యాదు చేశారుబనగానపల్లె గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తి బియ్యం వ్యాపారము చేస్తున్నానని నన్ను నమ్మించి బియ్యం బస్తాలు తీసుకుని వెళ్లి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని నాకు న్యాయం చేయాలని పిర్యాదు చేశారు. నా ఇంటి ని నరేష్ అనే వ్యక్తికి బాడుగకు ఇవ్వడము జరిగింది. 11నెలలుగా బాడుగ ఇవ్వకుండా ఇళ్లు ఖాళీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నాకు న్యాయం చేయాలని బిలకలగూడు గ్రామానికి చెందిన



సుదాకరు పిర్యాదు చేశారు. అయ్యలూరు మెట్ట నందు నూతనంగా నిర్మిస్తున్న హెబ్రోన్ ప్రేయర్ హౌస్ ప్రార్ధనమందిరము నందు సుమారు 120000 విలువ చేసే కరెంటు వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగించుకుని పోయారని న్యాయం చేయాలని ఫాస్టరుప్రసన్నకుమారు పిర్యాదు చేశారు.

## ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు

**కర్నూలు అర్బన్ మార్చి 16 ప్రభాతవార్త :**

అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల తేజస్సు గా నిలిచారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. క్రాంతి నాయుడు అన్నారు. పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 126వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావే శంలో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఆవిర్బావం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహానుభావుడని కొనియాడారు. స్వాతంత్ర్యోద్య మంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఎమ్మిగనూరు, కోడుమూరు కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఏపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, ఓబీసీఎల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి యం సుంకన్న, మంత్రాలయం గోవర్ధన్ రెడ్డి, వెల్దుర్తి శేషయ్య, అబ్దుల్ హై కేశవరెడ్డి పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం

**: ఈనెల 19 నుండి 25వ తేదీ వరకు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి రాయబారాది, జ్యోతి, రథ, వసంతోత్సవం**
**: బిసి రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించిన ఆలయ చైర్మన్ , అసిస్టెంట్ కమిషనర్**

**బనగానపల్లె మార్చి 16 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగే ఉగాది ఉత్సవాలకు బిసి రాజారెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్ పి.రామసేతు నాగార్జున రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి రాయబారాది, జ్యోతి, రథ , వసంతోత్సవములు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. అలాగే రైతు సంబరాల్లో భాగంగా ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఒంగోలు జాతి వృషభరాజముల అంతర్రాష్ట్ర బల ప్రదర్శన పోటీలు ఏర్పాటు చేశామని వివరించారు. కీ.శే. పీవీ సుబ్బారెడ్డి, రామ తులసమ్మ దంపతులకు జ్ఞాపకార్థం వారి కుమారుడు పివి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి హోమ్ టీమ్స్ కబడ్డీ పోటీలు కూడా ఏర్పాటు చేశామని వారు బిసి రాజారెడ్డికి వివరించారు. నందవరం చౌడేశ్వరి దేవి ఎంతో మహిమగల అమ్మవారని ఉగాది సందర్భంగా జరిగే జ్యోతి ఉత్సవంలో భక్తులకు



అవసరమైన ఏర్పాట్లు చేయాలని బిసి రాజారెడ్డి సూచించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం వస్తారని , అందరికీ త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ పాల్గొన్నారు.

## వెల్దుర్తి వైన్ షాప్ వద్ద ఘర్షణ

**ఒకరికి కత్తిపోటు..**



**వెల్దుర్తి, మార్చి 16, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని ఓ వైన్ షాప్ వద్ద క్రిష్ణగిరి మండలానికి చెందిన ఇద్దరు గొడవపడ్డారు. ఆ గొడవలో ఒకరిపై ఒకరు వాగ్వివాదానికి దిగి టి.గోకులపాడు కు చెందిన చెందిన గోవిందు కత్తిపోటుకు గురయ్యాడు. సురేష్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు సమాచారం. ఘర్షణకు వివరాలు తెలియాల్సి ఉంది. గోవిందును వెల్దుర్తి సిహెచ్ సి వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెల్దుర్తి పోలీసులు విచారణ చేపట్టారు.

## రైల్వే సమస్యల పై కేంద్ర మంత్రికు వినతిపత్రం సమర్పించిన ఎంపీ బస్తిపాటి

**కర్నూలు మార్చి 16 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలో నెలకొన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు...పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన, ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి సమస్యల పై వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా కర్నూలు నుంచి విజయవాడ మీదుగా విశాఖపట్నం వరకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టడం తో పాటు, విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్ వరకు ఉన్న ఎస్.ఎఫ్ రైలును కర్నూలు వరకు పొడగించాలని, ప్రమాదకర స్థితికి చేరుకుంటున్న ఆదోని పట్టణం లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కి మరమ్మత్తులు చేయించాలని , లేదా కొత్త బ్రిడ్జి ని ఏర్పాటు చేయాలని, మద్దికెర వద్ద రైల్వే హాల్ట్ మరియు స్టాప్ లను నిలిపివేసిన యశ్వంత్ పూర్, అమరావతి, విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి నిలిపేలా చూడాలని, అలాగే పంచాలింగాల వద్ద ఉన్న రైలు వ్యాగన్ పరిశ్రమ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రిని ఎంపీ కోరారు... సమస్యల పై సానుకూలంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ నాగరాజు తెలిపారు..

## ఆదోని ఎమ్మెల్యే కష్టపడిన వారిని విస్మరించడం తగదు

**: యువ నాయకుడు భూపాల్ చౌదరి..**



**ఆదోని క్రైమ్, మార్చి16 ప్రభాతవార్త :** ఆదోని లో కూటమి ఎమ్మెల్యే గెలుపు కోసం శ్రమించిన తనను, నాయకుడు మల్లప్పను విస్మరించడం బాధాకరమని యువ నాయకుడు భూపాల్ చౌదరి ఆవేదన సామాజిక మాధ్యమాల్లో ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూటమిని ఓడించాలని చూసిన వారికి ప్రాధాన్యతనివ్వడం సరికాదని, ఎమ్మెల్యే పార్థసారథి తన తీరు మార్చుకోకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా హెచ్చరించారు.

## పొట్టి శ్రీరాములు కు ఘన నివాళిలు అర్పించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు, మార్చి 16, ప్రబాతవార్త:** తెలుగు రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కొనియాడారు. సోమవారం సట్టణంలోని సి4. కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, పార్టీ అబ్జరవ్వర్ దేవళ్ళ మురళీ, మార్కెట్ యార్డు వీరం ప్రసాద్‌రెడ్డి, సొసైటి చైర్మన్ ముర్తుజావలి, పట్టణ కన్వీనర్ బాస్కర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షురాలు ప్రసన్నలక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మీనాక్షిదేవి, డా.వనజ, వేణుగోపాల్, సురేంద్ర, మల్లికార్జునరెడ్డి, భరత్ తదితర పాల్గొన్నారు.